ఆంధ్రభూమి వివిధ వార్షికోత్సవ సంచిక

ఆదివారం 15-12-1968

కవితా స్వరూపము

—బి. వి. బి. రవి

సుఖదుఃఖ సమ్మిశ్రితమైన జీవితమును మానవుడు తన అపార మేధాశక్తిచే ఆనందమయముగా, రసమయముగా తీర్చిదిద్దుకొనుటకు అనాదినుండి యనవరతముగా ప్రయత్నించుచున్నాడు. సృష్టియందలి మిగతాప్రాణులిట్లుకావు. మేధాసంపత్తిచే కొరవడి అవి సుఖదుఃఖములకులోనై పరమార్థ ప్రతిపాదకమగు జ్ఞానానందమును బొందకసంసార సాగరమందు కాలచక్రమహిమచే పరిభ్రమించుచున్నవి. ఇక దేవతలస్థితి ఇందుకు భిన్నము. దైవదత్తమైన భోగములనుభవించుచు సుఖసాగర డోలికలలో తేలియాడుటే వారి ధ్యేయము. జ్ఞానోదయ మూలకమగు దుఃఖదేవత వారిని వరించదు. అందువల్ల వారికి సుఖమే పరమలక్ష్యమై స్వర్గమేశాశ్వత నివాస సాధ్యమైనది. అంధకారములేనిదే ప్రకాశమహిమ ద్విగుణీకృతముకానట్లు దుఃఖమెరుగని, వారు సుఖదుఃఖాతీతమైన పరమార్థమును గ్రహించజాలకున్నారు. కాని మానవుని విషయముపై జీవకోటి మరియు దేవతలకన్న మిన్నయై భిన్నమైంది. మానవుడు తానానుభవించు సుఖదుఃఖములకతీతమై, సుదూరమై మిలమిలప్రకాశించు శాశ్వతానందమున న్వేషించుచున్నాడు. ఇట్టి లక్ష్యము దేవతలలోను, ప్రాణికోటియందును గోచరించదు. అందువలన మానవుడు జీవులలోనేగాక దేవతలలోనైతము ఉత్తముడని శాస్త్రములు ఘోషించుచున్నవి.

ఆనందప్రాప్తియే మానవుని ప్రథమ లక్ష్యమని తద్ప్రాప్తికై యనవరతము సాధనజేయుచున్నాడనుటకు మన ఇతిహాసములు, సాహిత్యము, కళలు, సంస్కృతి ప్రబల నిదర్శనములు. ఈ ఆనందము శారీరకము, మానసికము యని రెండువిధములు. వాసనాభూమిష్ఠమైన ఈ సృష్టియందు రమించుట శారీరకానందము. ఇంద్రియలకులొంగక స్వార్థమును పరిత్యజించి హృదయ విస్తారము గావించుకొనుట మానసికానందము. శారీరకానందమందు తృప్తిబొందని హృదయము మానసికానందమునకులోనై అనిర్వచనీయమై, అలౌకిక భావప్రణవమైన రసానుభూతినిబొంది విక్రమించును అట్టి అలౌకిక భావములకు రూపకల్పనగావించినకొలది కళలు జన్మించి మానవజగత్తును బ్రహ్మానంద ప్రతిపాదకమగు రసానందాన్వేషణమందు నోలలాడించినవి. అందు వాణీరూపము చాల్పి అనాదినుండి విశ్వజనమనమును రంజింపజేయుచు లలితకళగా రాణించినది కవిత.

మానవునిజ్ఞాన వికాసములతోపాటు కళారాధన యందు అద్భుతమైన పరివర్తనము కల్గినది. తపశ్శీలురైన కవివరులచే కవితా కళాదేవత సర్వాంగ సౌష్ఠవము నొంది జగన్మోహనాకృతి దాల్చి మానవాళి ఊషర క్షేత్రములను పీయూష వర్షధారచేసస్యశ్యామలముగ నొనరించినది. వాగను శాసనిచేరూపు సంతరించుకొనిన తెలుగు కవిత, కవి బ్రహ్మగారిచే యవయవ పుష్టినొంది, కవి సార్వభౌమునిచే దిగ్విజయ యాత్రనలిపి ఆంధ్రభోజునిచే అందలము మోయించుకొని, గండపెండేరము తొడిగించుకొని విజయోల్లాసముచే చిందులు ద్రొక్కి ఆంధ్రావళిని సంతుష్టాంతరంగుల నొనరించెరి. ఒక్క తెలుగులోనే గాక విశ్వ భాషలందు సైతము ఈ కవితాదేవత సమ్యక్ వికాసము నొంది, నిఖిల మానవ మానస రాజ్యములను పాలించి, శాసించి, జాగృత మొనరించి రమణీయ కళా విలసనముచే విశ్వమును మోహింప జేసినది, సుఖదుఃఖాదులచే కాలచక్ర ప్రభావాదులచే విసుగు విరామము లేకుండభవసాగరమందుపోర్లాడు ప్రజా సీకమునకు తన మోహన శక్తిని ప్రదర్శించి వారి హృదయములను రంజింప జేసి బ్రహ్మానంద సహోదరానందాను భూతిని గల్గించు శక్తి ఒక్క కళకే గలదని ఘంటా పథముగ జెప్పవచ్చును. ఈ కళా సమూహములో కవితా కళ ఒకటి. అమోఘమైన ప్రతిభతో అఖండమైన జేజస్సుతో సహృదయ హృదయావర్జకమగు ఈ కళ ప్రాచీనులు అద్వితీయముగా తీర్చిదిద్దిమహోత్కృష్టత్వము సాధించినారు వారి యపూర్వ సాధనా ఫలితముగ కవిత అమృతకళశము వలె సహృదయములకు విశ్రామ మొసంగు చున్నది. అనగా ఎచ్చటను విక్రమించని హృదయములు ఇందువిక్రమించు చున్నవని యర్థము నిరాశా నిస్పృహలతో వ్యథ చెందిన మానవులలో ఆశాదీపమును రేకెత్తించి, దుఃఖభూమిష్టమైన జీవితమును ఆనందమయముగా రసమయముగా సాక్షాత్కరింప జేయునది కవిత. మహామహిమోపేతమైనఈకవితారూపమును వికృత మొనరింప బూనుకొనుట కవితా స్వరూపమును. దాని ప్రతిభామాహాత్మ్యములను గ్రహించక పోవుటయే, కవిత యనగేమి? ఈ ప్రశ్నకు సమాధానం నొసగుట సాధ్యము గాదు ఒకవేళ కవితాస్వరూపము భావ్యరూపము అవగతమైనను అదియే కవితా విషయక సంపూర్ణ జ్ఞానము కానేరదు దాని అంతస్తు అగాధ అపారసాగరమువంటిది. తద్ స్వరూప జ్ఞానము తపశ్శీలురైన కవుల కే సాధ్యము. ప్రాచ్య పాశ్చాత్య కావ్య సిద్ధాంతముల ననుసరించి ఈ వ్యాసము నందు కవితా స్వరూప నిరూపణ ప్రయత్నం జేయబడుచున్నది.

కవితా యన నేమి?

కవిత యన నేమి? ఈ చిన్నప్రశ్న విశ్వకవుల మస్తిష్కములను కలవరపరచినది. మనప్రాచీనభారతీయ లక్షణ శాస్త్రవేత్తలు కవితను కావ్య దృష్టితో నిర్వచించినారు. కావ్యత్వమున కాధారభూతమగు మూలతత్వం నన్వేషించుటయేలక్షణగా కావ్యాత్మనుగూర్చి చర్చించుటయే వారి ప్రధాన విషయ మైనది. కవిత కావ్యాత్మ ఈ రెండు పదదృష్టితో భిన్నములుగా దోచినను ఆర్థదృష్టితో ఏక విషయ ప్రతిపాదకములే యగుచున్నవి. మొదటి పదమగు కవిత వలన కవితాస్వరూపం విదితమగుచుండ రెండవ పదమగు "కావ్యాత్మ" వల్ల కవిత శాఖారమగు మూలతత్వం తెలియు చున్నది. కవితాతత్త్వం నెరిగిన తర్వాత దాని బాహ్యరూపమును సులభముగ సాక్షాత్కరించుకొనవచ్చును. ఇంతకు కావ్యమనగా కవితా సమూహమే గదా. కావున కవిత కావ్యాత్మ ఇవి రెండును ఒకే విషయమును బోధించునవని వేరుగా చెప్పనవసరంలేదు. కావున కావ్యాత్మ సమీక్షణమే కవితాతత్త్వ నిరూపణ వివేచనము. ఈ కావ్యాత్మ నిరూపణ మందు ప్రాచీన లాక్షణికులు విశేషముగా పరిశ్రమించి సూక్ష్మ దృష్టితో అనేక కావ్య సిద్ధాంతములను వెలువరించినారు. ఆ సిద్ధాంతముల పరిణామమే అలంకారిక షట్సంప్రదాయములు అవి క్రమముగ రస అలంకార, రీతి, వక్రోక్తి, ధ్వని మరియు ఔచిత్య సంప్రదాయములుగా కావ్య ప్రస్థానములుగా స్థిరమై లక్షణ శాస్త్రమను పేరుతో స్థిరప్రతిష్ఠ గడించుకొన్నవి, ఆ కావ్య ప్రస్థానములను పరిశీలించిననే గాని కావ్యాత్మ లేకకవితా తత్త్వం బోధపడనేరదు. కావున ఇందు లక్షణ సంప్రదాయ పరిచయమును మరియు అందు ప్రతిపాదింప బడిన కావ్యాత్మ విషయక సిద్ధాంతములను గూర్చి సంక్షిప్తముగ వివరించ నైనది

రస సంప్రదాయము:

బ్రహ్మచే ఉపదేశము నొంది కావ్య లక్షణ ప్రకరణమునకు నాందీ ప్రస్తావనా శ్లోకమును పాఠంతరరస సంప్రదాయమును తొలుత నందికేశ్వరుడు నెలకొల్పినాడని రాజశేఖరునిగ్రంథము వల్ల తెలియుచున్నది. కాని నందికేశ్వరుని రససిద్ధాంత విషయక గ్రంథము ఇంతవరకు లభించలేదు. లభ్యమైన గ్రంథములలో రససిద్ధాంత మునకు లక్షణ శాస్త్రమునకు మూలమైనది, భరతుని నాట్యశాస్త్రము. అందువల్ల ప్రాచ్య లాక్షణికులలో భరతుడు ప్రథమాచార్యుడు కీర్తి నలంకరించినాడు అతడు నాట్యశాస్త్రమును నాటకము దానిలక్షణములను గూర్చి వ్రాసినాడు ప్రత్యేకముగ కావ్యమునుగూర్చి కవితను గూర్చి లక్షింప కున్నను రసానుభూతియే కావ్యాత్మ యని అని ఉద్దేశ్యము ఈ సంప్రదాయమునకుమూలాధారమైన సూత్రము "విభావానుభావ వ్యభిచారి సంయోగాద్ రస నిష్పత్తిః అనునది అనగా విభావము అనుభావము మరియు వ్యభిచార భావముల సంయోగము వల్ల రసము ఉద్భవించునని శాస్త్రము ఈ సూత్ర వాక్యమును శ్రీశంకుడు భట్టలోల్లుడు అనునవ గుప్తుడు మొదలగు లాక్షణికులు తమతమ మతానుసారముగా వ్యాఖ్యానించి ఈ రస సిద్ధాంతమును అతిక విస్తార మొనరించి కావ్యాత్మ రసాను భూతి యని స్పష్టముగా వచించినారు రసానుభూతి యనగా మానవుని భావములను పరిష్కరించి వాసనాలోకము నుండి కడతేర్చి అ లౌకికమైన ఒకనొక మధురామృతమును సేవించుటకు యోగ్యులుగా నొనర్చుట యని భావము. ఈ రసాస్వాదనమును పండితులే గాకపామరులు సైతము అనుభవించి హృదయ విస్తారము గావించుకొనుట కర్హులుహృదయ విస్తారమనగా స్వార్థ దుఃఖములను పరిత్యజించి విశ్వమోహన రూపముతో ఏకీభవించుటయని తాత్పర్యము నాటకము ద్వారా ఇట్టి రసాను భూతిని కలుగ జేయవచ్చునని, అదియే నాటకాశయమని భరతుడు స్పష్టముగా పేర్కొన్నాడు నాటకము ఉన్నతమైన సాహిత్య ప్రక్రియ నాటకాంతస్సాహిత్యమ్ కావున అతనిసిద్ధాంతము కావ్యమును కవితను ప్రభావితము జేయుచున్నది ఇట్లు కావ్యాత్మ రసానుభూతి యని భరతుని ఉద్దేశ్యమైనట్లు తెలియుచున్నది, ఈ సిద్ధాంతమును పలువురు అధికప్రచారముగావించి నారు. రసానుభూతి యనగా భావ విస్తారమువల్ల కలుగు ఆనందము కావున రస మనగా భావోత్పాదినీ శక్తి

అలంకార సంప్రదాయం;

అలంకారములే కావ్యాత్మ యని ఘోషించిన వారిలో భామహ, దండి మొదలగు లాక్షణికులు ముఖ్యులు వీరి దృష్టిలో పాఠకుడు ఆనందాను భూతిని బొందుటకు కవితలో ప్రయోగింపబడు అలంకారములే కారణములు, అలంకార

(మిగతా 6వ పేజీలో)

నీవెరుగని నిజం

—జె. భాగ్యలక్ష్మి

బెజవాడ స్టేషన్లో మెయిలు కోసం ఎదురు చూస్తున్నాడు భాస్కర్. ఇంతలో పద్మ పనిపినించింది. పద్మేనా అని అనుమానంతో పరికించి చూశాడు. అవును పద్మే. గొంతు సవరించుకుంటూ దగ్గరకు వెళ్లాడు.

హలో గుర్తున్నానాండి ?

ఉలికి పడి చూసింది. చాలా చిక్కిపోయింది. మనిషిలో చాలా మార్పు వచ్చింది అనుకున్నాడు భాస్కర్. బుగ్గల్లో ఆ నునుపు. కళ్లలో ఆతళుకు లేవు.

"మీరా? ఎంతవరకు?" అందితను. "విశాఖపట్నంవెడుతున్నాను రామాన్ని చూడాలని" ఆమె మొహం పరిశీలనగా చూస్తూ అన్నాడు.

కాస్సేపు ఎటో చూస్తూ వూరుకుంది తర్వాత నెమ్మదిగా "ఇప్పుడేమి చేస్తున్నాడతను?" అని అడిగింది.

"పరోక్షైవేటు ఫర్మ్‌లో డిప్యూటీ డైరక్టరుగా ఉంటున్నాడు"

"ఊహూ"

పద్మని ఇంకొంచం ఉడికించాలని పించింది భాస్కరాని "వాడి జీతమెంతో తెలుసా అండీ? ఆరు వందలు పెనిక్. అలవెన్సులూ అవీ కలిసి తొమ్మిది వందలదాకా వస్తుంది. ఫర్‌నిష్డ్ క్వార్టర్సు. రాజ భోగమనుకోండి మనిషి కూడా బాగా యాపిల్ పండులా మారిపోయాడు."

పద్మయేమీ కుతూహలం చూపించలేదు. దూరంగా రైలు పట్టాల మీదుగా కనిపిస్తున్న ఎర్ర దీపం కేసి చూస్తోంది.

"ఇంతకీ మీరెక్కడుంటున్నారు? మీ వారేం చేస్తున్నారు? పిల్లలా?"

ఇంజనొకటి భయంకరంగా కూసింది పద్మ తలవంచుకుంది." నాకింకా పెళ్లే కాలేదు."

"అదేమిటి? ఏలాఖాధికారితో, వారిపొరిటర్నుడనో చేసుకుని వుంటారని చెప్పాడే రామం. మీరా ఉద్దేశ్యంతోనే రామాన్ని వద్దన్నారటగా. ఆస్టరాల్ యమ్. ఏ. అనుకున్నారటగా వాడి గురించి."

"ఇదంతా రామమే చెప్పాడా?" విస్మయంగా అడిగింది.

"వాడు నాకెంత స్నేహితుడో మీకూ తెలుసు. నాజగ్గర వాడేదీ దాచుకోడు."

"మంచిదే" మెల్లగా నిట్టూర్చింది.

"మరి? ఉత్తరాలు మరలా వ్రాస్తావేమిటి?

మీర్మైనా ఆశలు పెట్టుకున్నారేమో పాపం కాని మావాడికి పెళ్లయింది. ఈ మధ్యనే బంగారం లాంటి కొడుకు పుట్టాడు.

పిచ్చిగా చూసింది. పద్మ "భాస్కరంగారూ మీ వ్యంగ్యాలు, నిష్ఠురోక్తులు నన్నేమీ చేయలేవు. నాకతని అడ్రసు కావాలి. ఇవ్వాలనుంటే ఇవ్వండి. లేకపోతే పూరుకోండి,"

పెద్దగా కూత వేస్తూ మెయిలు కనుచూపు మేరలో వస్తోంది.

భాస్కరం జేబులోనుండి ఏదో బిల్లు లాంటి కాగితం లాగి దాని వెనుక రామం అడ్రసు హడావిడిగా గిలికాడు.

"థ్యాంక్సండీ" అంటూ ముందుకు కదిలింది పద్మ మెయిలు వచ్చేసింది. జనం, కోలాహలం పద్మను ఏదో అడగాలని కూడా అడగలేక పోయాడు భాస్కర్. తను గుంపులో కలిసిపోయింది.

* * *

ఆఫీసునుండి వచ్చి. కాఫీ ఫలహారం పూర్తిచేసి తన చిన్నారి కోదుడుతో ఆడుకొంటున్న రామానికి అతని భార్య ఒకకవరుఅందించింది. ఎవరు వ్రాశారా అని అడ్రసు కేసి చూశాడు. ఆ చేతి వ్రాత ఎక్కడో చూసినట్లనిపించింది. కవరు బరువుగా కూడా వుంది. ఎవరు వ్రాశారో మరి...

"బావా"

ఈ ఉత్తరం ఎవరిదో కనీసం లీలగా నైనా గుర్తొస్తే ఇది స్వాంతం చదవటం మానేస్తాడేమోనని భయం. ఎంతయినా సాహిత్యం ఆకళింపు చేసుకున్న సహృదయుడివి. నా కోరిక మన్నించి దీన్ని పూర్తిగా చదువు...

రామానికి తెలిసి పోయింది ఎవరు వ్రాశారో. ఇంకెవరు? ఆ నయవంచకి నమ్మక ద్రోహి అయిన పద్మే. కొత్త పాచికలు వేయాలనిచూస్తూ పుందేమో పూర్ క్రీచర్. తనకు పెళ్లయిపోయిందని, హాయిగా రోజులు వెళ్లదీస్తున్నానని తెలిసి నట్టులేదు.

ఉత్తరం చింపేద్దామా అన్నంత కసి పుట్టుకొచ్చింది. "పోనీ చదువుదాం" అనుకొని చదవటం మొదలు పెట్టాడు.

"నీది మొదటి నుండీ సుకుమారమైన మనస్తత్వం. ఆవేళ వరుడివి. నీలోని మంచితనం నన్నాకర్షించింది....

ఆకర్షిస్తుంది. ఎందుకాకర్షించదూ. పెళ్లి పెడాకులూ కాలేదా ఏమిటి? పాగడ్డలతో బోల్డా కొట్టించాలని చూస్తోంది. వద్దు తల్లీ వద్దు నీ పిచ్చిలో పడి అయిన వాళ్లందరి దగ్గరా అవమానాలు పొందాను" నీకూ నీపాగడ్డలకూ దండం.

"దానికితోడు మరకు చుట్టరికమూ వుంది. మన వివాహానికి అడ్డంగులూ వుండవనే అనుకున్నాను. నీవైనా నాన్నగారిని అడిగితే జాగుంటుందనీ చెప్పాను మీకు తెలుసు నాన్నగారంటే నాకెంత సింహ స్వప్నమో. ఒక మాటలో చెప్పాలంటే తను నిరంతరుడు. మంచో, చెడో తనకు తోచింది చెయ్యాలి. ఇవతలి వాళ్ల వ్యక్తిత్వం. అభిరుచులు పనీ తనకు పట్టవు...

ఈ పొందాతన కెందుకూ? ఇరిగిన దాంట్లో తన తప్పేమీ లేదని సమర్థించుకొంటూరి కాబోలు ఇన్నేళ్ల తర్వాత

(మిగతా 4వ పేజీలో)

నిధి

వెంచాశా

దూరప్రయాణం బస్సులో చేయడం నరకంగానూ, తమాషాగా నుంటుంది. హైదరాబాదులో బయలుదేరిన బస్సు నార్కెట్ పల్లిలో కొంచెం సేపు ఆగింది. ప్రయాణీకులు కొంత మందిదిగి స్టాల్‌లో టీత్రాగి సిగరెటు ముట్టించి... బాగా చలిగావుండటంచేత తాము చేసుకున్న స్వెట్టర్లుమప్లర్లు-కొంత మంది కోట్లు సవరించుకుని బద్దకంగా మళ్ళీబస్సులోపచ్చి కూర్చున్నారు. అది నిద్రవేళైనా, బస్సుకుదుపుకు, అదిచేసే శబ్దానికి నిద్ర పట్టినట్టున్నా పూర్తిగా నిద్రపట్టదు. కొంచెం సేపు కోడికునుకు మళ్ళీమెలుకువ. కొంతమంది ఏదో మాట్లాడుకుంటున్నారు. ప్రయాణీకులందరూ స్నేహితుల్లాగే ఉంటారు. అప్పాయంగా రాజకీయాలు, హైదరాబాదులో విద్యార్థుల ఉద్యమంలో జరిగిన అల్లర్లూ...ఇంకా ముఖ్యమంత్రి వలుకుబడి పెరిగిందని...ఇందిరాగాంధి మొగ్గతొడిగిన గులాబీవువ్వుఅని...ఇంకా అనేకం...ఇంతకుక్రితంరోజు బెజవాడ రోడ్డుమీద జరిగిన యాక్సిడెంటును గురించి...ఒకళ్ళుఒకటి చెప్తుంటేమరోరు మరోటిచెప్తారు. డ్రైవరు తాపీగా"టీ" ముగించుకుని సీట్లోకూర్చున్నాడు తలకు మందమైన ఖాకీగుడ్డ చుట్టుకున్నాడు. బీడీముట్టించి...గట్టిగా ఒకదమ్ములాగి బస్సుస్టార్ట్‌చేశాడు పెద్దశబ్దంచేసుకుంటూ కదిలింది. స్పీడ్ అందుకునేవరకు గర్భిణి స్త్రీనడకలా...నెమ్మదిగా హుంచాగా.. వెళ్తూ... "రేస్" గుర్రంలా పరుగెత్తుతున్నది. చలిఎక్కువగా ఉండటంవల్ల అందరూ గువ్వలల్లే కూర్చున్నారు. బస్సులో-

నాకెందుకో ఎవ్వరితోనూ మాట్లాడబుద్ధిగాలేదు. బస్సువేగంతోపాటు నా ఆలోచన్లుకూడాపరుగెత్తుతున్నైజానికి రామయ్యగారు కళ్ళలో మెదులున్నారు.

జానకి రామయ్యగారిని తల్చుకున్నప్పుడల్లా మా వూరు- మావూరి వాతావరణంజ్ఞాపకంవస్తుంది. జానకిరామయ్యగారు సన్నగా పల్చగా... వృద్ధాప్యంవల్ల శరీరం శిథిలమైనప్పటికీ వంగి... తమ పొడుగాటి చేతులు ఊపుకుంటూ నెమ్మదిగా నడుస్తూ కన్పిస్తారు.

ఆయన రిటైరయి సుమారు ముప్పై సంవత్సరాలు దాటింది, నాకు బాగా గుర్తు. నా కప్పుడు పన్నెండేళ్ళుంటాయి. మా వూరు రాజేంద్రప్రసాదు ఏదో మీటింగ్ సందర్భంలో వచ్చినపుడు రాజేంద్రప్రసాదు రావడానికి ఆయన రిటైర్ అవడానికీ ఏ సంబంధం లేదు. ఆయన వచ్చినపుడు మా వీధి చివర భాళీస్థలంలో పెద్దపందిరి వేసేరు. చాలా మంది జనం వచ్చేరు, మా వూళ్ళోబాగా మాట్లాడ గలిగిన వ్యక్తి చంద్రమౌళి గారని ఒకాయన ఉండేవారు. ఆయన చాలా అద్భుతంగా మాట్లాడేరు. రాజేంద్రప్రసాద్ ఆయన్ను మెచ్చుకోవడమే గాక- ఆయన ఒక ప్రత్యేకమైన వ్యక్తి అని అలాంటి వాళ్లు ఊరికి ఒకరుంటే దేశానికి విపరీతమైన "శక్తి" వస్తుందని చెప్పేరు, అప్పటికి మావాన్నగారు ఈ లోకం విడిచి పది సంవత్సరాలైంది. ఆ మీటింగ్‌కు వచ్చిన జానకి రామయ్యగారు నా బుజం చరిచి- నీవు గూడా అంతటి వాడవు కావాలోయ్ మీ నాన్నగారి పేరునిలబెట్టాలి. అప్పట్లో చిన్నతనంలో పోగొట్టుకున్న నాతండ్రిని గురించి చాలా వివరాలు చెప్పేరు క్లుప్తంగా. ఆ ఊరికి సింహం లాంటి వారని అలాంటి వ్యక్తిని చూడలోమనీ ఇంకా ఏవేవోచెప్పేరు. జానకిరామయ్యగారు మా ఇంటి పక్కన ఉండేవారు. మా నాన్న గారంటే ఆయనకు చాలా అభిమానం. ఆయన మాటల్ని బట్టి చూస్తే..... నా చదువు ఏదో విధంగా అతి కష్టం మీద ముగించుకుని స్వంత ఊరు ఆనవడే ఆ ఊరునే వదలి అనేక ఊళ్ళు తిరిగేను. కొన్నాళ్ళు రాష్ట్రేతర ఆంధ్రుణ్ణిగా కూడా ఉండవలసి వచ్చింది. ఏ ఊరు వెళ్ళినా ఎక్కడికి వెళ్ళిన జానకి రామయ్యగారు కళ్ళల్లో మెదుల్తూనేఉంటారు. ఆయనలోనన్నా కర్షించినవి. చాలా ఉన్నాయి. ఆయన చాలా"తృప్తి" గల మనిషి. ఆయన అవసరాలుచాలా తక్కువ. కోరికలు అసలు లేవనే చెప్పవచ్చు. ఆదర్శాలున్నాయి.

దేని విషయమైనా సమగ్రంగా నిస్పాక్షికంగా ఆలోచించి ఒక అభిప్రాయానికి వస్తారు. మితభాషి. ఏదో విధంగా ధనార్జన చేయడం ఆయనకు గిట్టదు. ఆయన దృష్టిలో ధనానికి ఎంత విలువ ఉందో బూడిదకూ అంతే విలువ ఉంది. ఆ మాటకొస్తే బూడిదే చాలా ఉపయోగమైనది. అంటారు. భోజన ప్రియులను చూస్తే ఆయనకు అసహ్యం. బ్రతకడానికి తింటాము. తిన డానికిబ్రతకడం లేదు. అంటారు.ఆయన మాటలు చాలా నిశితంగా ఉంటాయి. ఆయన ఒక పూలే భోంచేస్తారు, రెంతో పూట పల్చగా ఏదైనా ద్రవ పదార్థం తీసుకుంటారు. రిటైరయిం తరువాత ఆయన కాలక్షేపానికి ఏదో ఒక పనిలో నిమగ్నులై ఉండేవారు. ఆయన దైనిక చర్యలో రాట్నం వడకం ఒకటి. అలా అని ఆయన్ని బొత్తిగా గాంధేయుడు అని అనడానికి వీలులేదు. ఆయన నమ్మకాలు ఆయనవి. సాయంత్రం రెండు మైళ్ళయినా నడుస్తారు. ఆయనకు చీట్ల పేక అంటే సరదా. ఆ ఆటలో కొన్ని గంటలు ఈప్రపంచాన్ని మరచి పోతారు. ఆ తర్వాత క్రాస్ వర్డ్ పజిల్స్ ఆయనకున్న ఆంగ్ల భాషా పరిజ్ఞానానికి ఆయన ఒకదిశనరీతయారు చెయ్యొచ్చు. ఊళ్లో ఎలాంటి సమస్యలు వచ్చినా తెలివిగా ఆలోచించి తనకు తోచిన సలహాలు ఇస్తారు. రాజకీయాలన్నా ముఖ్యంగా స్థానిక రాజకీయాలంటే బొత్తిగా గట్టిదు. ఆయన్ను చాలాసార్లు మునిసిపల్ ఎలక్షన్లకు నిలబడమని పుర ప్రముఖులు చాలామంది బలవంతం చేసేరు, ప్రతిసారీ ఆయన ఆ విషయం వచ్చినపుడు పెద్దగానవ్వి... వా కెందుకోయ్ ఇవన్నీ... అనేవారు. ఆయన దృష్టిలో పుర ప్రముఖులందరూ కుర్రకారు. ఒక్క నవ్వులో వాళ్ళనందర్నీ చిత్తు చేసేస్తారు. ఆయనకు గట్టిగా బదులు చెప్పడానికి ఎవరూ సాహసించరు. మళ్ళీ ఆయన స్టేటస్ చూద్దాము... చివర్న మెంటులో ఏదో చిన్న ఉద్యోగం చేసి రిటైర్ అయినవారు. పెర్షన్ అంతా కలిపి యాభై రూపాయలు రాదు.

ఆయనకుఏవరిసహాయమూఅక్కర్లేదు ఎవర్నీ ఏమీకోరరు ఆయనకొడుకు పెద్దవాడై ఏదోఉద్యోగంచేసుకుంటున్నాడు ఎక్కడో సంసారికి బాధ్యతలు ఆయనకు ఎక్కువలేవు. ఆరున్నఇంటికి ఆయన ఆయనభార్య లలితమ్మగారు అభిషేకులు లలితమ్మగారినిచూస్తే కేవలం ఆ అమ్మవారు పార్వతిని చూసినట్టే ఉంటుంది. వారిద ఆదర్శ దాంపత్యమని వేరే చెప్పనక్కర్లేదు, జానకిరామయ్యగారిలో ఒక దురలవాటుమాత్రం ఉండేది. (నా దృష్టిలో ఆయిన నిద్రలేచేటప్పటికి కనీసం తొమ్మిదిగంటలవుతుంది. ఎండా కాలమైనా చలికాలమైనా...ఎప్పుడు నిండా ముసుగుపెట్టుకుని పడుకుంటారు ఆయనలోని ఆకర్షణవల్ల వారింటికి తరుచువెళ్తూండేవాణ్ణి, ఎప్పుడువెళ్ళినా మీనాన్నగారంతపాడిని అ వాలోయ్ నీవు...నీవుతప్పక అవుతావు నాకునమ్మకముంది అనేవారు. నాకు అలాఅన్నప్పుడల్లా చాలాసంతోషంగా ఉండేది. అంత వాళ్ళవడం అంటే ఏమిటో తెలిసేది కాదు నాకు. బాగా చదివి...పెద్ద హోదాలోఉండి నలుగురికి సహాయం చేసి మంచి అనిపించుకోవాలోయ్ అంటుండేవారు మంచిఅంటే ఎలాంటిది అని తెలిసేదికాదు. ఆయన ఏదిచెప్పినా నాకు సంతోషంగాఉండేది. మా స్కూల్లో పరీక్షలై మార్కులుచెప్పినపుడు ఆయన దగ్గరకువెళ్లి చెప్పేవాణ్ణి, ఒకసారి నాకు లెఖల్లో నూటికినూరు మార్కులు వచ్చేయ్. అదివిని ఆయన పరమానందభరితులైనారు. ఇప్పటికీ నాకుబాగా జ్ఞాపకం. ఆయన నాబుజం నిమిరినపుడు నావళ్లు పులకరించింది, బాగా దగ్గరకు తీసుకున్నారు. వారిని అమృతహస్తాలు

బస్సులో ప్రయాణంచేస్తుంటే ఆయన నాబుజం నిమిరినట్టేఉంది. పక్కన కునుకుతీస్తున్న మీసాలమనిషి బస్సు కుదుపుకు నాబుజంమీద పడ్డాడు,

స్వంత వూరు వదలి చాలా సంవత్సరాలయింది. ఇటీవల ఎప్పుడూ వెళ్ళలేదు. జానకి రామయ్యగారికి కొంచెం సుస్తీగా ఉందని నన్ను ప్రత్యేకం ఒకసారి వచ్చి చూసి వెళ్లమనీ ఆయన

(మిగత 4వ పేజీలో)

నొప్పిని త్వరగా తొలగించడానికి మాత్రమే 'ఆస్ప్రో' మైక్రోఫైన్‌డ్ కాబడినది

క్రొత్త మైక్రోఫైన్‌డ్ 'ఆస్ప్రో' ఈ విధంగా పనిచేస్తుంది.



బిళ్ళలోని అణువు ఎంత పెద్దదిగా వుంటే అంత నెమ్మదిగాను అది ఇముడుతుంది- అందువల్ల మీకు, నొప్పి తగ్గడానికి చాలాసేపు ఆగాలి.

ఇది మైక్రోఫైన్‌డ్ చెయ్యబడుట వలన, ప్రతి, క్రొత్త మైక్రోఫైన్‌డ్ 'ఆస్ప్రో' బిళ్ళలోను ఇంచుమించు 16 కోట్లు అతి సూక్ష్మమైన అణువులు వుంటాయి. ఇందువలన, అది అతిత్వరగా ఇమిడి, అతి శీఘ్రంగా నివారణ నిచ్చును.

మీకు కోసం క్రొత్త మైక్రోఫైన్‌డ్ 'ఆస్ప్రో'ను వాడండి: నొప్పి • తల నొప్పి • ఒళ్ళు నొప్పి • పళ్ల • జ్వరముతో కూడిన జలుబు • కీళ్ళ నొప్పి • గొంతుక నొప్పి • నంజు పోటు.

క్రొత్త మైక్రోఫైన్‌డ్ 'ఆస్ప్రో' నొప్పిని నివారించుటకు, ఇప్పుడు మీకు లభించే వాటిలో అతి ఆధునికమైన సాధనము.



పెద్దవారికి: రెండు బిళ్ళలు. అవసరమైతే మళ్ళీ వేసుకోండి.
పిల్లలకు: ఒక బిళ్ళ. తక్కువ బరువు గల పిల్లలకు సగభాగము వేసుకొనవలెను.

క్రొత్త మైక్రోఫైన్‌డ్ 'ఆస్ప్రో' అతి శీఘ్రంగా నొప్పిని తొలగించును

నికోలస్ తయారు

A.G. 22-3 TL

మాధుర్య జీవితానికి క్యాడ్‌బరీస్

మాధుర్యమైనవి మరియు ఆనందకరమైనవి.
క్యాడ్‌బరీస్ మిల్క్ చాకొలెట్ వలన గలిగే ఆనందాన్ని మీరు పొందగోరుతారు.
ఎందుచేతనంటే, మంచి రుచి. విశిష్టమైన రుచి.
అతి శుద్ధమైన పాల రుచి క్యాడ్‌బరీస్ కలిగియున్నది.
ఇప్పుడే ఒక చాకొలెట్‌ను రుచి చూడండి.
అది ఎంతో ఆనందాన్ని కలుగజేస్తుంది.

ప్రతి ఔన్సులో పాలు మిళ్కు గుణమున గలదనుట.

C 104 TL

ఈవారం గ్రహబలం

15-12-1968 నుండి 21-12-1968వరకు

రచన: ప్రొఫెసర్ మూర్తి, ఎం. ఏ. మేనేజింగ్ డైరెక్టర్
ది ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అస్ట్రాలజీ(రిజిస్టర్డ్)చిక్కడపల్లి.
మెయిన్‌రోడ్ హైదరాబాద్-20

మేషం

(అశ్వని, భరణి, కృత్తిక 1)

ఈవారపు ప్రథమార్థభాగంమాత్రమే మీకు అనుకూలమైన వాతావరణాన్ని ఏర్పాటు చేయగలగుతుంది. ఈ సమయంలోమీరు తలపెట్టిన కార్యక్రమాలు కొన్ని అయినా విజయవంతం కాగల సావకాశం ఉంది. కాని ద్వితీయార్థంలో మీకు అనేక అటంకాలు ఏర్పడి మీ పనులను వాయిదా వేసుకొనగల అవసరం ఏర్పడవచ్చు. మీరీసమయంలో ఎవరితో పనిదమైన సంప్రదింపులు జరిపినాచాలా జాగ్రత్త వహించి యుండటమేఅవసరం మీఆరోగ్యం విషయంలో కూడా మీరు శ్రద్ధ వహించవలసియుంది. ఈవారపు ప్రథమార్థభాగంలో మీ కుటుంబవాతావరణ మీ మనస్సుకు శాంతినీయగలదిగానే ఉంటుంది. కాని ద్వితీయార్థంలో మీకుటుంబ మందలివ్యక్తులతోఅభిప్రాయ భేదాలు ఏర్పడటమూ, తత్కారణముగా మీలో కొంత ఆందోళన ఏర్పడటమూ తప్పనిసరి కావచ్చు. మీ ఆర్థిక పరిస్థితి మీకివారపు ప్రథమార్థంలో మాత్రమే సంతృప్తి నియగల్గుతుంది. ద్వితీయార్థంలో ఖర్చులు అధికంగావుండటమూ, సమయానికి డబ్బు అందకపోవటము మీకు కొంత యిబ్బందిని కల్గించవచ్చు. మీవృత్తి వ్యాపార ఉద్యోగాలలోఏవో చిక్కు పరిస్థితులు ఎదురౌతూనే ఉంటాయి. కోర్టుకు సంబంధించిన విషయాలూ, స్పెక్యులేషనూ ఈ వారంలో లాభదాయకం కాజాలవు మీరీ వారంలో ఏ ముఖ్య కార్యాలూ చేపట్టకుండా ఉండటమే మంచిది. ఒకవేళ తప్పని పరిస్థితిలో వాటిని ద్వితీయార్థంలో నిర్వహించ ప్రయత్నించండి. మీ ఆరోగ్యవిషయంలో కూడా తగుమాత్రం శ్రద్ధ అవసరం.

కర్కాటకం

(పునర్వసు 4, పుష్యమి, ఆశ్లేష)

మీ కుటుంబవాతావరణం ఈ వారంలో మీకు మనశ్శాంతినీ ఉత్సాహాన్నీ అందజేయగలదిగానే ఉంటుందని చెప్పవచ్చు. మీ బంధుమిత్రులూ, మీ కుటుంబ మందలి వ్యక్తులూ మీతో అన్ని విధాలుగానూ సహకరించగలుగుతారు. మీరీ వారాంతంలో చేసే ప్రయాణాలు మాత్రం లాభదాయకం కాగల్గుతాయి. అలాగే మీరీ వారంలో ఏ ముఖ్యకార్యకలాపాలు తలపెట్టుకున్నా వాటిని ఈ వారాంతంలో నిర్వహించ ప్రయత్నించటం మంచిది. మీకీ వారంలో ఉన్నతస్థాయిగల వ్యక్తుల పరిచయం లభించటమేకాక వారివల్ల ఏదో రీతిగా లబహుమానాలు పొందే వీలు కూడా ఉన్నది. మీ ఆరోగ్యం సంతృప్తికరంగా ఉంటుంది. ఈ వారపు ప్రథమార్థభాగంలో మీరు తప్పక మీ చేతికి అందుతుందని ఎదురు చూచిన డబ్బు సకాలంలో లభించకపోవచ్చు. కాని ధనాభావ కారణంగా మీ కార్యక్రమాలు నిలుపుదల చేయవలసిన అవసరం మాత్రం కలుగదు. మీ వృత్తివ్యాపార ఉద్యోగాలు త్వరితగతిని అభివృద్ధిని సాధించగల్గుతాయి. కోర్టుకు సంబంధించిన విషయాలలోనూ, స్పెక్యులేషన్‌లోనూ తగు మాత్రం జాగ్రత్త అవసరం.

సింహం

(మఘ, పుబ్బ, ఉత్తర 1)

మీఆర్థిక పరిస్థితి ఈవారంలో సామాన్యమైన తృప్తిని మాత్రమే అందజేయగలుతుంది. ఈవారపు ప్రథమార్థభాగంలో మాత్రమే మీచేతికిడబ్బు అందగలసావకాశం ఉంది. ద్వితీయార్థంలో తలపని తలంపుగా అధికమైన మొత్తాలలో మీరు ఖర్చుచేయవలసి యుండటమూ, సరిగా సమయానికిడబ్బుఅందకయివ్వంది పడటమూ సూచింపబడుతున్నాయి మీవృత్తి వ్యాపార ఉద్యోగాలలో సామాన్యమైన అభివృద్ధి మాత్రమే సాధింపబడగల్గుతుంది కోర్టుకు సంబంధించిన విషయాలలోనూ, స్పెక్యులేషన్‌లోనూ జాగ్రత్త అవసరం, మీరీ వారపు ప్రథమార్థభాగ లో తలపెట్టిన కార్యక్రమాలు కొన్నిఅయినా విజయవంతం కాగల సావకాశం ఉంది, ద్వితీయార్థంలో మాత్రం ఏవో ఆటంకాలు ఏర్పడటమూ మీ రు మీ కార్యక్రమాలను తాత్కాలికంగా రద్దు చేసుకొనటమూజరుగవచ్చు. మీఆరోగ్యం,సంతృప్తికరంగానే ఉంటుంది. ఈవారపుప్రథమార్థంలో మాత్రమే మీకుటుంబవాతావరణం మీకు మనశ్శాంతినీ ఉత్సాహాన్నీ అందజేయగల్గుతుంది. మిగిలినదినాలలో మీరు మీపిల్లల ఆరోగ్యం విషయంలో తగు శ్రద్ధ చూపడం అవసరం

కన్య

(ఉత్తర 2,3,4, హస్త చిత్త 1,2,)

మీరీ వారంలో ఏ ముఖ్య కార్యకలాపాలు తలపెట్టుకున్నా వాటిని వారమధ్యంలో నిర్వహించ ప్రయత్నించటం మంచిది. ఈ సమయంలో మీకు అన్ని విధాలా అనుకూలమైన వాతావరణం ఏర్పడుతుంది. మిగిలిన దినాలు కూడా మీకు వ్యతిరేక ఫలితాలనీయవు. కాని మీరు ప్రత్యేకించి సాధించేదేమీ లేకపోవచ్చు. మీ ఆరోగ్యం చాలా సంతృప్తికరంగా ఉంది. మీకు అన్ని విధాలైన సుఖభోగాలనూ అందజేయగల్గుతుంది. ఈ వారపు ఆదివారాలలో ఆకస్మికంగా డబ్బు ఖర్చు చేయవలసి యున్నప్పటికీ వార మధ్యంలో మీకు మంచి ధనలాభం సూచింపబడుతుండుట చేత మీ కే మీ యిబ్బంది అనిపించదు. మీ వృత్తి వ్యాపార ఉద్యోగాలు అభివృద్ధికరంగానే సాగిపోతాయి. కోర్టుకు సంబంధించిన విషయాలు, స్పెక్యులేషనూ విజయవంతము కాగల్గుతాయని చెప్పవచ్చు. మీ కుటుంబ వాతావరణం ఈ వారంలో మీ కెంతో ఆనందోత్సాహాలను అందజేయ గల్గుతుంది. మీ గృహంలోని మీ బంధుమిత్రుల గృహాలలోగాని ఏవైనా శుభకార్యాలు జరిగటమూమీర వాటిలో ఎంతో ఆసక్తితో పాల్గొని ఆనందించటమూ సూచింపబడుతున్నాయి. మీరీ వారాంతంలో మీ బంధు మిత్రులతో కలసి ఏ దగ్గరప్రదేశానికైనా విహార యాత్ర గా వెళ్ళటం జరుగవచ్చు.

తుల

(చిత్త 3, 4, స్వాతి, విశాఖ 1, 2, 3)

ఈ వారంలో మీరు మీకు సంబంధించిన అన్ని రంగాలలోనూ అభివృద్ధిని సాధిస్తూ ముందుకు పోగల్గుతారని చెప్పటంలో అతిశయోక్తి మాత్రమూ సందేహం లేదు. మీకీ వారంలో ఉన్నతస్థాయిగల వ్యక్తులతో పరిచయం కావటమూ వారు మీకు అనేక విధాలుగా సహకరించే వీలుండటమూ సూచింపబడుతున్నాయి. మీరీ వారంలో చేసే ప్రయాణాలు లాభకరమూ, ఆనందదాయకమూ కాగల్గుతాయని చెప్పవచ్చు. మీ ఆర్థిక పరిస్థితి యిదివరలో కంటె యిప్పుడు ఎంతో మెరుగుకాగల్గుతుంది. ఈ వారమంతా మీ చేతికి ఏదో రీతిగా డబ్బు అందుతూనే ఉంటుంది. ఖర్చులు కూడా అంత ఎక్కువగా లేక పోవటంవల్ల మీరీ వారాంతానికి తగినంత ఎక్కువ మొత్తాన్నే నిలువ చేసుకొనగల్గుతానని చెప్పగలవీలున్నది. మీ వృత్తి వ్యాపార ఉద్యోగాలలో విశేషమైన అభివృద్ధి సాధింపబడగల్గుతుంది. కోర్టుకు సంబంధించిన విషయాలూ, స్పెక్యులేషనూ విజయవంతమే కాగల్గుతాయి. మీ కుటుంబ వాతావరణం ఈ వారమంతా మీకు ఆనందోత్సాహాలను అందజేయగలదిగానే ఉంటుంది. మీ బంధుమిత్రులూ, మీ కుటుంబమందలి వ్యక్తులూ మీకు అన్ని విధాలా తమ సహకారాన్ని అందజేస్తారని చెప్పటంలో సందేహం లేదు.

వృశ్చికం

(విశాఖ 4, అనూరాధ, జ్యేష్ఠ)

మీరుమీఆర్థికస్థితినిగూర్చితీవ్రంగా ఈవారంలో ఏమాత్రమూ చింతించవలసిన పనిలేదు. ఈ వారమధ్యంలో మీచేతికి అధికమైన మొత్తాలలో డబ్బు అందగల్గుతుంది. పరిశోధనలవల్ల మీ శరీరానికి హానికలుగకుండా జాగ్రత్తపడటంకూడా అవసరం కావచ్చు.

మిథునం

మృగశిర 3,4, ఆర్ద్ర) పునర్వసు 1,2,3

ఈ వారారంభంలో పిల్లల ఆరోగ్యంలో లోపం కలగటమూ, మీరా విషయంలో కొంత ఆందోళన చెందటమూ సూచింపబడుతున్నాయి. మిగిలిన దినాలలో కూడా మీరు విశ్రాంతి లేకుండా పనిచేయవలసి యుండటమూ గృహవిషయాలలో తనంత శ్రద్ధ చూపలేకపోవటమూ, ఉద్యోగా మీ కుటుంబమందలి వ్యక్తుల మనస్సులలో కొంత అసంతృప్తినికల్గించటమూ జరుగవచ్చు. వారాంతంలో మాత్రం మీకు పశ్చిమ దిశ నుండి ఏవైనా శుభవార్త లందగల వీలున్నది. ఈ వారపు ప్రథమార్థ భాగంలో మీరు యితరులకు బాకీలు చెల్లించవలసి యుండటమూ సమయానికి మీ చేతికి డబ్బు అందకపోవటమూ మీ మనస్సులో ఆందోళన కల్గిస్తాయి. వారమధ్యం నుండిమాత్రం మీ ఆర్థిక పరిస్థితి కొంతమెరుగు కాగల సావకాశం ఉంది. మీ వృత్తి వ్యాపార ఉద్యోగాలలో ఏవో చిక్కు పరిస్థితులు ఎదురౌతూనే ఉంటాయి. కోర్టుకు సంబంధించిన విషయాలూ,స్పెక్యులేషనూ ఈ వారంలో లాభదాయకం కాజాలవు మీరీ వారంలో ఏ ముఖ్య కార్యాలూ చేపట్టకుండా ఉండటమే మంచిది. ఒకవేళ తప్పని పరిస్థితిలో వాటిని ద్వితీయార్థంలో నిర్వహించ ప్రయత్నించండి. మీ ఆరోగ్యవిషయంలో కూడా తగుమాత్రం శ్రద్ధ అవసరం.

కర్కాటకం

(పునర్వసు 4, పుష్యమి, ఆశ్లేష)

మీ కుటుంబవాతావరణం ఈ వారంలో మీకు మనశ్శాంతినీ ఉత్సాహాన్నీ అందజేయగలదిగానే ఉంటుందని చెప్పవచ్చు. మీ బంధుమిత్రులూ, మీ కుటుంబ మందలి వ్యక్తులూ మీతో అన్ని విధాలుగానూ సహకరించగలుగుతారు. మీరీ వారాంతంలో చేసే ప్రయాణాలు మాత్రం లాభదాయకం కాగల్గుతాయి. అలాగే మీరీ వారంలో ఏ ముఖ్యకార్యకలాపాలు తలపెట్టుకున్నా వాటిని ఈ వారాంతంలో నిర్వహించ ప్రయత్నించటం మంచిది. మీకీ వారంలో ఉన్నతస్థాయిగల వ్యక్తుల పరిచయం లభించటమేకాక వారివల్ల ఏదో రీతిగా బహుమానాలు పొందే వీలు కూడా ఉన్నది. మీ ఆరోగ్యం సంతృప్తికరంగా ఉంటుంది. ఈ వారపు ప్రథమార్థ భాగంలో మీరు తప్పక మీ చేతికి అందుతుందని ఎదురు చూచిన డబ్బు సకాలంలో లభించకపోవచ్చు. కాని ధనాభావ కారణంగా మీ కార్యక్రమాలు నిలుపుదల చేయవలసిన అవసరం మాత్రం కలుగదు. మీ వృత్తివ్యాపార ఉద్యోగాలు త్వరితగతిని అభివృద్ధిని సాధించగల్గుతాయి. కోర్టుకు సంబంధించిన విషయాలలోనూ, స్పెక్యులేషన్‌లోనూ తగు మాత్రం జాగ్రత్త అవసరం.

సింహం

(మఘ, పుబ్బ, ఉత్తర 1)

మీఆర్థిక పరిస్థితి ఈవారంలో సామాన్యమైన తృప్తిని మాత్రమే అందజేయగలుతుంది. ఈవారపు ప్రథమార్థ భ